18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 16 జనవరి 2025
పేజీలు : 8

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఎంఆర్ఓలు,అధికారులతో వీసీ





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జనవరి 15):ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మిగతా 3లో

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ రాష్ట్రం

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ఎంపి ఈటల రాజేందర్







శామీర్‌పేట, మేజర్‌న్యూస్, (జనవరి 15): సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ రాష్టము అని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ ఈటల రాజేందర్ లు అన్నారు. మంగళవారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ లో టీపీసీసీ కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, వారి సోదరులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...... అన్ని వర్గాల,మతాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ ప్రభుత్వ సంకల్పమని, తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాల పుట్టినిల్లు అని, సంక్రాంతి అంటేనే రంగుల వల్లులు, పతంగులు కులసంతో నిండి ఉంటుందన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన పీసరి మహిపాల్ రెడ్డి వారి సోదరులు పిసరి సతీష్ రెడ్డి అభినందనీయమని,వీరు రానున్న రోజులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలు పొందాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతితో పాటు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ భూపతి రెడ్డి, గాలి అనిల్ కుమార్, మేయర్ అజయ్ యాదవ్, శామీర్ పేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి, టి ఆర్ రవీందర్ గౌడ్, గట్టు ప్రదీప్, పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# ఎవరొస్తే మాకేంటి...మేము దర్జాగా కబ్జా చేస్తాం

- అధికారులు పట్టించుకోరు-అడిగే వారెవ్వరు ఉండరు
- ప్రజలకు ఉపయోగపడే బోర్ స్థలం కబ్జా-ఆపై ట్రాన్స్ఫార్మర్, కరెంటు పోల్



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 15):జల్‌పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో కబ్జాలకు రోజురోజుకి హద్దు అదుపు లేకుండా పోతుంది. మేము కబ్జాలు చేస్తాం, ఎవరొస్తే మాకేంటి అన్నట్టుగా కొంతమంది తమ ఇష్టారాజంగా కబ్జాలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోరు. అడిగేవారు ఎవ్వరు ఉండరు. ఇక అంతే ప్రజలకు ఉపయోగపడే బోరు స్థలాన్ని కబ్జా చేసి, కరెంటు పోల్, ట్రాన్స్ఫార్మర్ ఉన్న అవేవీ తమకు పట్టనట్టుగానే కబ్జాలు చేస్తున్నారు. కబ్జా చేసిన స్థలంలో ప్లాస్టిక్ గోడౌన్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇదేమిటని స్థానికులు ప్రశ్నిస్తే.... మీకు దిక్కున చోట చెప్పుకోండని బెదిరిస్తున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 20వ వార్డు ఫిరంగినాల సమీపంలో ఓ ప్లాస్టిక్ గోడౌన్ ఉంది. ఆ గోడౌన్ ముందు ప్రజలకు ఉపయోగపడే మున్సిపల్ బోర్, పక్కన ట్రాన్స్ఫార్మర్ కరెంట్ పోల్ కూడా ఉంది. అయితే ఆ ప్లాస్టిక్ గోదాం యజమాని అతని స్థలానికి ముందున్న స్థలాన్ని కబ్జా చేసి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి, ప్లాస్టిక్ గోదాం ఏర్పాటు చేసుకున్నాడు.ప్లాస్టిక్ సంచులు ఆ పక్కనే ట్రాన్స్ఫార్మర్ ఉన్నాయి. ట్రాన్స్ఫార్మర్ కారణంగా కరెంట్ మెరుపులు సంచులపై పడ్డ భారీ ప్రమాదమే జరిగి, చుట్టూ ఉన్న ఇండ్ల ప్రజలకు కూడా పెద్ద ప్రమాదమే జరగవచ్చని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గోదాముల పేరుతో ఇష్ట రాజ్యాంగ కబ్జా చేస్తున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అంతే కాకుండా దీని వెనకాల కొంతమంది ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఇలాంటి ప్లాస్టిక్ సంచుల గోడౌన్లకు సంబంధించి ఎలాంటి అనుమతులు కూడా ఉండవని,ఎవరైనా అడిగితే, తమ వెనకాల పెద్దవాళ్లు ఉన్నారని వారిని బెదిరించడం శ్రీరామ కాలనీలో షరా మామూలు అయ్యిందంటున్నారు. ప్రమాదకరంగా ప్లాస్టిక్ గోదాములు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకొని, ప్రజలకు ఉపయోగపడే బోర్ స్థలాన్ని కాపాడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



# ఘనంగా సంక్రాతి వేడుకలు

- వివిధ ప్రాంతాలనుండి స్వంత గ్రామాలకు చేరుకున్న ప్రజలు
- సాంస్కృతిక సాంప్రదాయాలతో సంక్రాతి వేడుకలు
- రంగవల్లులతో కళకళ లాడిన పల్లె ప్రాంతాలు



జిల్లేడ్ చౌదరిగూడెం, జనవరి 15,(మేజర్ న్యూస్): మకర సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లె ప్రాంతాలలో సంస్కృతిక సాంప్రదాయలతో పల్లె ప్రజలు గ్రామీణ సాంప్రదాయం లో ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజుల పాటు ఈ పండుగను చూడముచ్చటగా రంగవల్లులతో ఇంటి ముందు అందంగా అలంకరించి సంప్రదాయాన్ని ప్రదర్శించారు. సూర్యుడు మకర సంక్రమణంతో కొత్త వెలుగులు నింపడడంతో ఆనందంతో ప్రజలు వాకిట్లో రంగు రంగుల ముగ్గులు వేసి తోటివారితో తమ ఆనందంను పంచుకుంటారు. రైతన్నల ఇంటికీ పాడిపంటలు చేరడం తో పండుగ వేళ ప్రతి కుటుంభంలో ఆనందం సుఖశాంతులతో ఉండడంవల్ల ఈ పండుగను ప్రజలు ఎంతో ఆనందంతో జరుపుకున్నారు. సంక్రాతి సందర్బంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# శిల్పారామంలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు






కొండాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. నగరవాసులు అధిక సంఖ్యాలో పాల్గొని శిల్పారామా సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దులు, హరిదాసులు, బుడబుక్కల, జంగమదేవరులు, ఎరుకల సాని , సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వారు పంపించిన యక్షగానం, గారడీ గొంబె జానపద నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నవి. కనుమ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం శ్రీనివాస సంస్థాన్ వారు మహిషాసుర మర్దిని యక్షగానం, నాట్య గురువులు పద్మ కళ్యాణ్ గారి శిష్య బృందం వినాయక కౌతం, జయ జయ దుర్గే,గొబ్బియల్లో గొబ్బియల్లో, మరి మరి నిన్నే , నారాయణతే నమో నమో , అమ్మ ఆనంద దాయిని, కొలువైతివారంగా సాయి, జతిస్వరం, కాదనకుతూహల తిల్లాన మొదలైన అంశాలను డాక్టర్ జ్యోతి శేఖర్ , లహరి, తన్మయి, జానకి శృతి, త్రిపుర, శ్రీలత, అధ్య, సహస్ర, ఉదయశ్రీ, అవంతిక, వరుణ్య , లక్ష్మి మహిత, హాసిని తదితర కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.





# నూతన సంవత్సరంలో ముదిరాజ్‌ల సమస్యలపై పోరాడుతా

– ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 15) : నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. నూతన సంవత్సర ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ముదిరాజ్‌ల సంక్షేమానికి, అభివృద్ధికి చొరవ చూపుతానని వివరించారు. ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉందని వివరించారు. అందులో భాగంగానే ప్రత్యేకంగా ముదిరాజ్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ముదిరాజ్‌లకు అండగా నిలుస్తుందని వివరించారు. తాను స్వయంగా ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేస్తున్నానని వివరించారు. ఎప్పటికప్పుడు ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ఓ వారధిలా పని చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నేషనల్ రోడ్ సేఫ్ వీక్ వారోత్సవాలపై అవగాహన సదస్సు-ర్యాలీ కార్యక్రమం




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని ట్రాఫిక్ ఈస్ట్ జోన్ సుల్తాన్‌బజార్ ఏ.సి.పి. సంపత్‌కుమార్, సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రాంబాబు ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్ట వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోఠి చౌరస్తావద్ద ప్రత్యేకంగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణదారులతో,పాదచారుల భద్రత గురించి , ఏ.సి.పి. సంపత్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఎన్. రాంబాబులు మాట్లాడుతూ పాదాచారులకోసం కేటాయించిన ఫుట్‌పాత్ స్థలాల్లో అక్ర మంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించడంవల్ల, పాదాచారులు రోడ్డు ప్రమాదాలకు గురిఅయ్యే అవకాశం ఉందని,ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్న వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫుట్‌పాత్ స్థలాల్లో వాహనాలను పార్కింగ్‌చేసేవారిమీదకూడ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. అంతకుముందు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించి, ఫుట్‌పాత్ వ్యాపారులకు తగిన అవగాహన కల్పించారు. రోడ్డు దాటేటపుడు,వాహనాల రాకపోకలు,అతివేగంగా వచ్చే వాహనాలను చూసి,జాగ్రత్తగా రోడ్డును దాటాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా రోడ్డుమీద నడిస్తే, రోడ్డు ప్రమాదాల బారిన పడేందుకు వీలుకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు,ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# జయగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ నూతన కమిటీ నియామకం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా బాల రాజుయాదవ్, సభ్యులుగా కొమురయ్య మేకల రాము, పంతులు, రఘు, కిరణ్ చార్యులు నియమితులైనారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు బుధవారం ఈవోలు రమా దేవి మోహన్ రెడ్డి లు సమక్షంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. తాము చేస్తున్న సేవలను గుర్తించి, దేవాలయ కమిటీ ఛైర్మన్, సభ్యులుగా పదవీ బాధ్య తలను అప్పగించినందుకు వారు, మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటీ సభ్యులకు, కాంగ్రెస్ నాయకులు శుభాభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్య క్షుడు వైనలా ప్రవీణ్ రామచందర్, కన్నెమల్ల నాగరాజు, ఫరీద్, గుండా నిరంజన్, సత్య నారాయణ, పరమేశ్,పాండు, సానాది శంకర్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, శంకర్, గ్యార ప్రవీణ్, లక్ష్మణ్, యాదగిరి, సుమలతయాదవ్, విజ యలక్ష్మి, కనకలక్ష్మి, ఆశ, జన్నయ్య, దశరథ్, ప్రభాకర్, ఎండి యూసిన్ బాయ్,సాయి తదితరులు పాల్గొన్నారు

## 'కొడిహళ్ళి'కి సాహిత్యస్పర్శ్ అవార్డు...



ముషీరాబాద్/ రవీంద్ర భారతి, మేజర్‌న్యూస్ : సాహితీవేత్త కొడిహళ్ళి మురళీ మోహన్‌రావుకు సాహిత్యస్పర్శ్ అవార్డు అందు కున్నారు. బయోగ్రఫీ,ఆటోబయోగ్రఫీ విభాగంలో కొడిహళ్లి రచన 'పోరాట పథం' పుస్తకానికి ఈ పురస్కారం వచ్చింది. బెంగుళూరు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ,పద్మభూషణ్ డా.హెచ్ నరసింహయ్య ఆత్మకథను కన్నడ నుండి తెలుగులోకి అను వాదం చేసారు.ది లిటరేచర్ టైమ్స్, ది షైనింగ్ లిటరేచర్ సంస్థలు నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచారు కొడిహళ్ళి. ఈమేరకు ఆయన ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.సికింద్రాబాద్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నారు. కొడిహళ్ళి.

# ఎన్వీ పుస్తకం ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :మరువంపుల మట్టితీగ ఎన్వీరఘువీర్ ప్రతాప్ కవిత్వంపై 60వ్యాసాలు సంపుటి పుస్తకాన్ని రవీంద్రభారతిలో డా.కేవీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా 50మంది కవులు, రచయితలను సత్కరించారు.

## పతంగులు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ ఉత్సవాలలో భాగంగా మౌలాలి డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ లో స్థానిక యువతకు ఆయన పతంగులు పంపణి చేసి, వారితో కలిసి గాలిపటం ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు నరసింహ, మల్లేష్, శ్రీనివాస్, విజయ్, నాని, హరీష్, భాను, బబ్లు, భరత్, ముక్తార్, జగదీష్, తనీష్, నాని, హనీష్, రిషి, శివ, చిన్ను, అరవింద్, అభిలాష్, రమేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారి జాతర

హాజరైన తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి,15):జిల్లాలోని మేడ్చల్ మండలం ఘనపూర్ గ్రామం లోని ప్రముఖ శ్రీ శ్రీ శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారి జాతర సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు కాంగ్రెస్ నాయకులుతో కలిసి దర్శించుకోని,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తూముకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి ,మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి ,శామీర్ పేట్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ ,శామీర్ పేట్



మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నర్మద ,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,కాంటెస్టెడ్ కౌన్సిలర్ తూంకుంట జగదీశ్ గౌడ్ ,వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క మల్లేష్ గౌడ్ ,వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె నరేష్ ,ప్రధాన కార్యదర్శి మామిడ్ల హరివర్ధన్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ ,మోటే సాయికిరణ్ ,కట్ట హర్షరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

***మొదటిపేజీ తరువాయి...*** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు పూర్తి బాధ్యతగా పని చేయాలని ఆయన తెలిపారు.షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి,గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని తహసీల్దార్ లకు, అధికారులను ఆయన ఆదేశించారు.బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నుండి తహసీల్దార్‌లకు, అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాల ముఖ్య ఉద్దేశాలు,విధి విధానాలు క్షేత్ర స్థాయి పరిశీలన,గ్రామ సభలు నిర్వహణ,లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై వివరించారు.ఈ నెల 26( గణతంత్ర దినోత్సవం)న ప్రభుత్వం పేదల కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించబోతోందని, ఇందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నాలుగు పథకాల అమలుపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన గ్రామ సభల నిర్వహణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని మండల నోడల్ అధికారులను, ఆదేశించారు. గ్రామ స్థాయిలో టీమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయి పరిశీలన లో ప్రభుత్వ నిబంధనల ననుసరించి ఎంపిక చేసిన అర్హులైన ముసాయిదా జాబితా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ,వార్డ్ సభలలో చదివి వినిపించి అర్హుల జాబితా తయారు చేయాలని ,గ్రామ సభలలో అభ్యంతరాలు ఉంటే స్వీకరించి 10 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ నెల 21 నుండి 25 వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామసభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామం చేయాలని చెప్పారు.

★రైతు భరోసా....

రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12 వేలు పెంచబడిందని,రెండు విడతలుగా 6000 రూ.లు చొప్పున డి.బి. టి పద్ధతి లో సాయం అందించటం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుండి తొలగించాలని అన్నారు.

ఇళ్లు లేదా కాలనీ లుగా మారిన అన్ని రకాల భూములు,రియల్ ఎస్టేట్ లే అవుట్ లు,రొడ్లుగా మారిన భూములు,పరిశ్రమలకు, గోదాం లకు,మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు,ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు,రాళ్ళు, రప్పలు,గుట్టలతో ఉండి సాగుకు అనువుగా లేని భూములు వ్యవసాయ యోగ్యం కాని భూములుగా గుర్తించాలని అన్నారు.ఇందుకు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ,డి. టీ.సి.పి లే అవుట్ లు,పెండింగ్ లే అవుట్ లు పరిశీలించాలని అన్నారు.వ్యవసాయ యోగ్యమైన భూములు గుర్తించేందుకు రెవెన్యూ ఇన్స్పెక్టర్,మండల వ్యవసాయ విస్తరణ అధికారి టీమ్ గా వ్యవహరిస్తారని తెలిపారు.తహశీల్దార్,మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహిస్తారని అన్నారు.

★ఇందిరమ్మ ఆత్మీయ భరోసా....

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా (ఒక్కో విడత రూపాయల 6000 చొప్పున) సంవత్సరానికి 12 వేలు ఇవ్వడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్న భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలై ఉండి, ఉపాధి హామీ పథకం కింద 2023 -2024 సంవత్సరానికి కనీసం 20 రోజులైనా పనిచేసిన వారు ఈ పథకానికి అర్హులని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

★కొత్త రేషన్ కార్డులు....

కుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయి పరిశీలనకు మండల స్థాయిలో ఎంపీడీవోలు, పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు ప్రక్రియకు బాధ్యులని, ఆ తర్వాత జిల్లాస్థాయిలో కలెక్టర్ (రెవెన్యూ అదనపు కలెక్టర్), జిల్లా సివిల్ సప్లై అధికారి పర్యవేక్షకులుగా ఉంటారని తెలిపారు. ముసాయిదా జాబితాను గ్రామసభ/ వార్డు సభలో ప్రదర్శించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారని, ఆమోదించిన లబ్ధిదారుల జాబితాను మండల /మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్ లో నమోదు చేసి జిల్లా కలెక్టర్ కు పంపించాల్సి ఉంటుందన్నారు. ఆ జాబితా ను కలెక్టర్/ పరిశీలించి సంతృప్తి చెందితే సీసీఎస్ లాగిన్ కు పంపుతారని, ఫైనల్ లిస్ట్ ప్రకారం సిసిఎస్ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారని ఆయన తెలిపారు.

★ఇందిరమ్మ ఇండ్లు....

ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఇంటి నిర్మాణ స్థలం కలిగి ఉన్నవారు, అద్దె నివాసంలో ఉండేవారు అర్హులని, ఆర్ సి సి, ఇటుక గోడలు లేకుండా రేకుల షెడ్డు, గుడిసెలు ఉన్నవారికి, యువ వితంతువులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు, వికలాంగులకు ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన సొంత స్థలాలు లేని వాళ్ళకు కూడా ఇండ్లు కేటాయించబడతాయని అన్నారు.ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలనీ , ఈ నెల 16 నుండి 20 వరకు జాబితా ప్రదర్శన, ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలలో చదివి ఆమోదం పొందాలని అన్నారు.లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని,అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు.

క్షేత్ర స్థాయి పరిశీలన కు షెడ్యూల్ తయారు చేసుకొవాలని అన్నారు.క్షేత్ర స్థాయి పరిశీలన గ్రామ సభలు గురుంచి గ్రామాల్లో టాం ,టాం నిర్వహించాలని,విస్తృత ప్రచారం గావించాలని ఆయన సూచించారు.గ్రామ పంచాయతీ వారీగా ఎంత మందికి రుణ మాఫీ, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలు అమలు అయ్యాయని పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.వసతి గృహ లు, స్కూల్స్ లో మెనూ ప్రకారము నాణ్యత కల్గిన ఆహారాన్ని అందించాలని, ఆహారము లో నాన్యత పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేయడం లో ఏమైనా సమస్యలు ఉన్నాయా, మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విదంగా విద్యార్థులచే ఎలాంటి స్వాగత కార్యక్రమాలు నిర్వహించరాదని దానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. జిల్లా లో ఉండే పాఠశాలలకు ఎవరొచ్చిన విద్యార్థులను దారికి ఇరువైపులా నిలబెట్టడం, చప్పట్లు కొట్టించడం, స్వాగతం పలికించడం, ఎలాంటి స్వాగత కార్యక్రమాలు నిర్వహించరాదని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, విద్యాధికారి రేణుక దేవి,ఎస్సి, ఎస్టీ, బి సి, మైనర్టీ సంక్షేమ అధికారులు ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 15): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన సిద్ధిగారి శివశంకర్ (28) అనే వ్యక్తి ఈనెల 14న రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సిద్ధిగారి శివశంకర్‌కు ఊర్కొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన మౌనికతో గత యేడాది ఏప్రిల్‌లో వివాహం జరుగగా, గతకొన్ని నెలల నుండి అతని భార్య మౌనిక వేరే వారితో ఫోన్‌లో మాట్లాడుతుందన్న అనుమానంతో తరుచూ తగవుపడేవారని, ఈ క్రమంలో ఈనెల 14న రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో శివశంకర్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు సి.ఐ తెలిపారు. ఈమేరకు మృతుడి తల్లి రాములమ్మ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు.



# బొట్లవనితండాలో క్రికెట్ టోర్నమెంట్



బొంరాస్‌పేట్, జనవరి 15 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని బొట్లవనితండాలో యూత్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఎస్సై అబ్దుల్ రవూఫ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, నాయకులు దేశ్యానాయక్, మల్లికార్జున్, రాంచంద్రారెడ్డి, నర్సిములునాయుడు, గోపాల్ నాయక్, మేగ్యానాయక్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాని, అర్జున్, రాజు, సూర్య, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి భరోసా



కడ్తాల్, మేజర్‌న్యూస్(జనవరి 15): కడ్తాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శివ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు నర్సింహ్మారెడ్డి బుధవారం శివ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. శివ మృతదేహానికి నివాళులర్పించినవారిలో ఎల్.ఎన్.రెడ్డి వెంట మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు నర్సింహ్మా, గురిగళ్ల రామచంద్రయ్య, ముత్తి కృష్ణ, జంగయ్య, మహేష్ తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి శెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 15): ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన తెల్గమల్ల బుచ్చయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల7న మృతిచెందాడు. ఈ మేరకు బుధవారం మృతుడి కుటుంబీకులను గ్రామ మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మృతుడి కుటుంబీకులు ఉన్నారు.

# ఘనంగా సంక్రాంతి పండుగ సంబురాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 15): ఆమనగల్లు పట్టణంతో పాటు మండ లంలోని అన్ని గ్రామాలలో ప్రజలు సంక్రాంతి పండుగ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మూడురోజుల పాటు నిర్వహించిన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న స్థానికులు స్వగ్రామాలకు చేరుకోవడంతో మండలంలోని పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు ఇండ్ల ముందర రంగు రంగుల రంగవళ్ళులను అలంకరించి పిండివంటలతో బంధువులు, కుటుంబీకులు ఆనందంగా సంక్రాంతిని జరుపుకున్నారు.

# మండలంలో ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి ఉత్సవాలు

▶▶ స్వగ్రామాలకు చేరుకున్న మండలవాసులతో కళకళలాడిన గ్రామాలు, తాండాలు ▶▶ సంక్రాంతి పండుగ నేపథ్యంలో వివిధ గ్రామాలలో క్రికెట్, ముగ్గుల పోటీలు

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో ప్రజలంతా సంక్రాంతిని ఆనందంగా జరుపుకున్నారు : ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 15):మాడ్గుల మండలంలో సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతిని పురస్కరిఃచుకొని హైద్రాబాద్ లాంటి దూరప్రాంతాల్లో విద్య, ఉద్యోగ, ఉపాధి నిమిత్తం నివాసాలు ఉంటున్న మండల ప్రజలు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలు, తాండాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా భోగిమంటలతో ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా మూడురోజుల పాటు ఇండ్లముందు మహిళలు, చిన్నారులు రంగు రంగుల రంగవళ్ళులను అలంకరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో క్రీడాపోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేత జట్లకు ఆయా గ్రామాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు బహు మతులు అందజేసి అభినం దించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో భోగి పండుగను పురస్క రించుకొని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ భట్టు కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు తమ పెద్ద కుమార్తె సాహితిరెడ్డి, మనుమరాలు వేదాన్సీ, మనవడు త్రిశాన్స్‌రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలంతా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# పథకాల అర్హుల జాబితా పారదర్శకంగా రూపొందించాలి

▶▶ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, స్పెషల్ అధికారి సుధారాణి ▶▶ నేటి నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో సర్వే



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 15): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలోజాబితాను సిద్ధం చేయాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, అగ్రికల్చర్ ఏడీఏ సుధారాణిలు అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో సరిత అధ్యక్షతన సంక్షేమ పథకాల అమలుపై గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు,ఆర్ఐలు, ఏపీవో, టీఏలు,ఈసీ,ఐకెపి సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతు సంక్షేమ, నిరుపేద కుటుంబాల అభివృద్ధికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జాబితా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, గుర్తించాలని,లే ఔట్లు, ఫాం లాండ్స్‌ను ప్రత్యేక గుర్తించాలన్నారు.అర్హులైన అబ్దిదారులను జాబితాలో చేర్చాలని అన్నారు.

★ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్దిదారులకు సంవత్సరానికి 12 వేలు, రెండు దశల్లో ఒక్కొక్కరికి 6 వేలు ఆర్థిక సాయం అందించడానికి ఉపాధి హామీ పథకం కింద 2023-24 లో కనీసవ 20 రోజులు పనిచేసిన కూలీల జాబితాను సిద్ధం చేయాలన్నారు.

★ఆహర భద్రత కార్డులు లేని కుటుంబాలను జాబితాను డోర్ టూ డోర్ సర్వే చేసి క్రోడికరించి క్షేత్ర స్థాయిలో జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా 21 నుంచి 25 వరకు గ్రామ సభ పెట్టి చదివి వినిపించాలన్నారు. ఈ నెల 26 వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం 4 పథకాలను అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపాల్, మిషన్ భగీరథ డీఈ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీవో గీత,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# దశరథ్‌నాయక్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన బిజెపి మండల ఉపాధ్యక్షులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 15): కడ్తాల్ మండల బిజెపి ఉపాధ్యక్షులు సరియానాయక్‌తో పాటు మరో 10మంది బీజెపి నాయకులు బుధవారం కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి దశరథ్‌నాయక్ బిఆర్‌ఎస్ కాండువాలు కప్పి సాధరంగా బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను అమలుచేయడంలో ఘోరంగా విఫలమైనట్లు ఆరోపించారు. బిజెపి, కాంగ్రెస్‌ల అసమర్ధవిధానాలు నచ్చక ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని దశరథ్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి నుండి బిఆర్‌ఎస్‌లో చేరినవారిలో బిజెపి మండల ఉపాధ్యక్షులు సరియా నాయక్, బూత్‌కమిటి అధ్యక్షులు వినోద్, నాయకులు హీరానాయక్, కిరణ్‌నాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసిరామ్ నాయక్, శ్వేతా భూనాథ్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, రమణ నాయకులు రమేష్, శ్రీను, సోమ్లా, దశరథ్, పత్తి, శ్రీను, దేవా, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో నూతన రేషన్ కార్డుల సర్వేపై నూతన రేషన్ కార్డుల సర్వే శిక్షణ ప్రారంభం




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డులు సర్వేను కార్పోరేషన్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పోరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మేయర్ కమిషనర్ శరత్‌చంద్రతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ సర్వేను చేపట్టాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వివిధ సెక్షన్‌ల అధికారులు, సూపర్ వైజర్ ఆఫీసర్లు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

★ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

★ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల జంగయ్య

★ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం




మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 15) : నేటి యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల జంగయ్య అన్నారు. మండలంలోని నోముల గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటు బుధవారంతో ముగిశాయి. పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రావుల జంగయ్య మాట్లాడుతూ.. గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నేటి యువత ముఖ్యంగా మత్తు పదార్థారాలకు దూరంగా ఉండాలని, సమాజం పట్ల సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాలు క్రీడలు నిర్వహించడమే కాకుండా మరెన్నో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. టోర్నమెంటులో బుట్టి రజినికాంత్ అండ్ టీమ్ మొదటి విజేతగా నిలవగా, పల్లాటి జగన్ (కానిస్టేబుల్) అండ్ టీమ్ రెండవ విజేతగా నిలిచాయి. టోర్నమెంటుకు సహకరించిన దాతలు సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎర్ర అశోక్, పొలమోని మహేష్, పల్లాటి వినయ్, ఎర్ర లింగం, పల్లాటి రవి, పల్లాటి జగన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల మాజీ కార్యదర్శి పల్లాటి జగన్, సీనియర్ నాయకులు ఎర్ర లింగం, చిత్రం నాగరాజు, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షుడు పల్లాటి మహేందర్, ఉపాధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్ర ఆంజనేయులు, గ్రామస్థులు ఎర్ర శేఖర్, పల్లాటి మహదాస్, వల్లూరి పాండు, దూసరి శ్రీనివాస్ గౌడ్, బలరాం గౌడ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# సం(క్రాంతి సందర్భంగా లింగంపల్లిలో ఆటల పోటీలు...

▶▶ కురుమ సంఘం అధ్యక్షుడు గంగ్యాడ మల్లేషం ఆధ్వర్యంలో వాలీబాల్,కబడ్డీ, రన్నింగ్,చెస్ పోటీల నిర్వహణ







నవాబుపేట్,మేజర్ న్యూస్ (జనవరి 15):సం(క్రాంతి పండగ సందర్భంగా మండల పరిధిలోని లింగంపల్లి (గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షులు గంగ్యాడ మల్లేశం ఆధ్వర్యంలో (గ్రామంలో ఉన్న యువకులకు వాలీబాల్,కబడ్డీ,రన్నింగ్,చెస్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను చూడటానికి (గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ఆటలను చూసి ఆనందంలో మునిగితేలారు.కురుమ సంఘం అధ్యక్షుడు మల్లేష్ ని పలువురు (గ్రామ పెద్దలు యువకులు, అభినందించారు. ఇలాంటి ఆటల పోటీలను (ప్రతి సం(క్రాంతి పండుగకు నిర్వహిస్తే చాలా ఆనందంగా ఉంటుందని (గ్రామస్తులు తెలిపారు.అంతకు ముందు పండుగలకు రావాలంటే కొంచెం ఇబ్బందిగా ఫీల్ అవుతుంటిమని ఈ సం(క్రాంతి పండుగకు మన (గ్రామంలో ఆటల పోటీలు నిర్వహించడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని ఉద్యోగస్థులు పేర్కొన్నారు.(గ్రామ యువకులు, (గ్రామస్తులందరూ కలిసిమెలిసి ఆటలాడుతుంటే ఎంతో ఆనందం అనిపించిందని కొందరూ టీచర్స్,గవర్నమెంట్ ఎంప్లాయిస్ తెలిపారు.ఈ సందర్భంగా వారు పోటీలు నిర్వహించిన మల్లేశంను అభినందించారు.వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న శ్రీశైలం, ఆంజనేయులు జట్టు రెండో బహుమతి గెలుచుకున్న భీమయ్య జట్టు, కబడ్డీ మొదటి బహుమతి గెలుచుకున్న భీమయ్య జట్టు, రెండవ బహుమతి అందుకున్న ఎస్.శ్రీశైలం జట్టు ,జూనియర్ కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి అందుకున్న కే.భీమయ్య జట్టు, రెండో బహుమతి అందుకున్న అభిలాష్ రెడ్డి జట్టు, చదరంగంలో మొదటి బహుమతి జె.శశివర్ధన్ రెడ్డి, రెండవ బహుమతి కే.భీమయ్య, రన్నింగ్ పోటీలలో సబ్ జూనియర్ మొదటి బహుమతి సి. అభిలాష్ రెడ్డి, రెండో బహుమతి బి.సంపత్ , జూనియర్ రన్నింగ్ పోటీలలో పి.సిద్ధార్థ రెడ్డి మొదటి బహుమతి, రెండో బహుమతి బి.రాజు,సీనియర్ రన్నింగ్ పోటీల్లో కే.భీమయ్య మొదటి బహుమతి,రెండో బహుమతి ఎం.శ్రీనివాస్‌లు అందుకున్నారు.ఈ పోటీలకు ఆర్గనైజర్స్‌గా విఠల్ రెడ్డి, (క్రాంతి,భీమయ్య, గంగ్యాడ శ్రీశైలం, కండ్లపల్లి శ్రీశైలం వ్యవహరించారు.ఈ పోటీల్లో పాల్గొన్న ప్లేయర్స్ కు అంతప్పగూడ మహేందర్ టీషర్టులు అందించారు.ఈ కార్య(క్రమంలో మాజీ సర్పంచి సోలిపేట నర్సింలు, మాజీ ఎంపిటిసి వడ్ల పరమేష్, మాజీ ఉప సర్పంచ్ భాగ్యమ్మ శ్రీనివాస్, వికారాబాద్ జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంగీతం చం(ద్రకాంత్, లింగంపల్లి కాం(గెస్ విలేజ్ అధ్యక్షులు కుమార్ యాదవ్, కురుమ సంఘం నాయకులు గంగ్యాడ శ్రీశైలం,బి.మల్లేశం కండ్లపల్లి శ్రీశైలం, గంగ్యాడ రమేష్, గంగ్యాడ పరమేష్, కాంతి (ప్రభాకర్, షేంపురం నారాయణ, (గ్రామస్తులు ఆర్మీ శేఖర్ రెడ్డి, జె. వెంకటరెడ్డి, షేంపురం అనంతయ్య, శంపూర రాములు,నర్సింలు, పాండురంగం, విటల్,సింగితం మాణిక్యం తదితరులు, (గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంతభాసుపల్లిలో ఘనంగా జాతర ఉత్సవాలు...

★భక్తి(శద్ధలతో (గ్రామ దేవతలకు బోనాలు

★ఘనంగా (గ్రామ దేవతకు బోనాలతో నైవేద్యాలు






తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్ (జనవరి 15):తాండూరు మండల పరిధిలోని గుంత బాస్ పల్లి (గ్రామంలో బుధవారం (గ్రామ దేవత జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జాతర జరిపించడం వల్ల (ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని (గ్రామస్థుల నమ్మకం.(గ్రామ దేవతైన ఊరడమ్మకు ఘనంగా పూజలు చేశారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాల ఊరేగింపుతో ఆలయం వరకు చేరుకొని (ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్య(క్రమంలో (గ్రామ మాజీ సర్పంచ్ జగదీష్, (గ్రామ పెద్దలు సయ్యద్ గౌస్ పటేల్, అజ్గర్ పటేల్, మహబూబాబాద్, దస్తాయ గౌడ్, చిన్న కాశప్ప (గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా కొమ్మిడి మహిపాల్‌రెడ్డి నియామకం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 15): భారతీయ జనతా పార్టీ ఘట్‌కే సర్ మున్సి పాలిటీ అధ్యక్షులుగా కొమ్మిడి మహిపాల్‌రెడ్డి నియమితులైనారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చందుపట్లగూడకు చెందిన మహిపాల్‌రెడ్డి బిజెపి పటిష్టతకు అందిస్తున్న సేవలను గర్తించి పార్టీ అధిష్టానం ఆయనకు మున్సిపాలిటీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు జిల్లా పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీధర్‌గౌడ్ ఆయన ఎన్నిక ప(త్రాన్ని జారీ చేశారు. 1994 నుంచి ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా, ఎబివిపి నాయకునిగా పనిచేస్తూ వివిధ హోదాలలో ఆయన మండల, జిల్లా స్థాయిలలో పలు పదవులను చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఇటీవల వరకు మహిపాల్‌రెడ్డి కేం(ద (ప్రభుత్వ సెం(ట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్(సీబిఎఫ్‌సి) సభ్యులుగా పని చేశారు. గతంలో ఆయన ఉమ్మడి ఘట్‌కేసర్ బిజెవైఎం ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, రంగారెడ్డి జిల్లా బిజెవైఎం (ప్రధానకార్యదర్శిగా , మండల బిజెపి (ప్రధానకార్యదర్శిగా, కిసాన్ మోర్చా జిల్లా (ప్రధానకార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తూ వస్తున్నారు. 2008నుండి 2013 ఎన్‌ఎఫ్‌సినగర్ ఉపసర్పంచ్‌గా (ప్రజలకు సేవలందించారు. పార్టీ రా(ష్ట, జిల్లా అధిష్టానాలు చర్చించి మహిపాల్‌రెడ్డి మున్సిపల్ అధ్యక్షులుగా నియమించారు. తనకు తనకు పదవిని అప్పగించి, వచ్చేందుకు కృషి చేసిన (ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తనకు అప్పగించి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు.

## హిందూ సనాతన ధర్మం పునర్వైభవం వైపు ...

★బీజేపీ మేడ్చల్ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి





మేడ్చల్ జిల్లా (ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 15):మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ (గ్రామంలోని 6 వందల ఏళ్ల (ప్రాచీన శ్రీ గోధా రంగనాయక స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా బీజేపీ మేడ్చల్ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., గత దశాబ్ద కాలంలో భారతదేశంలో సనాతన ధర్మం పునరుజ్జీవనాన్ని కొనసాగిస్తూ, (ప్రాచీన ఆలయాలు పునర్వైభవం సాధించడం గొప్ప పరిణామమని అన్నారు. గోధా రంగనాయక స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా వందలాది కుటుంబాలు (వ్రతాలు నిర్వహించడం హర్షణీయమని, ఇంతటి మహిమాన్విత ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం తన పూర్వజన్మ సుకృతమని అభివర్ణించారు.అంతేకాక, నియోజకవర్గ (ప్రజల కోసం దేవుడి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా గొట్టిగ వెంకటమ్మ 8వ వర్ధంతి వేడుకలు...

★ తల్లి సమాధికి నివాళులర్పించిన సిటీ కేబుల్ ఎండి నర్సింహారెడ్డి(బాబు)



తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(జనవరి15):తెలంగాణ రా(ష్ట మాజీ విద్యాశాఖ మం(త్రి పట్లోళ్ల సబితా ఇం(ద్రారెడ్డి తల్లి స్వర్గీయ గొట్టిగ వెంకటమ్మ, తం(డి స్వర్గీయ మాజీ ఎంపీపీ గొట్టుగ మహిపాల్ రెడ్డిలను స్మరించుకుంటూ గుర్తుచేసుకున్నారు.మంగళవారం కోటబాస్పల్లిలో స్వర్గీయ గొట్టిగ వెంకటమ్మ 8వ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మం(త్రి సభితారెడ్డి సోదరుడు, తాండూరు సిటీకేబుల్ ఎండి, ఇం(ద్రారెడ్డి (ట్రస్ట్ సభ్యులు నర్సింహారెడ్డి(బాబు) కుటుంబ సభ్యులతో కలిసి స్మృతి వనంలో తల్లి వెంకటమ్మ, తం(డి మహిపాల్ రెడ్డి సమాధులపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్య(క్రమంలో స్వర్గీయ మహిపాల్ రెడ్డి సోదరుడు గొట్టిగ రాంరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగప్ప, నర్సిరెడ్డి, కిష్టప్ప, శశిధర్, పోలీసు వెంకటయ్య గౌడ్, రియాజ్, జగదీష్, కరణం చందు, కురవ రాజు, బురానోద్దీన్, బాల రాజు, మాశప్ప, బాలకృష్ణ, నభిసాబ్, చాకలి నర్సింలు, మిట్టబాస్పల్లి నరేందర్ రెడ్డి, నరహరి, మాల సురేష్, చాకలి (ప్రకాష్, ఎండీ మౌలానా, చాకలి విజయ్, భరత్, బోయిని విఘ్నేష్, ఎండా దావుద్ గౌసోద్దీన్, అశోక్, కొత్తింటి సమ్మప్ప, కొండన్ రవి, చాకలి శేఖర్, బాల అంజిలప్ప, బాయికాడి చం(ద్రప్ప, కొత్తింటి పాండు, బోయిని జగదీష్, తలారి వెంకటేష్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ మాల రాప్ప, దావుద్, సీటీకేబుల్ మేనేజర్ నారాయణ గౌడ్, (గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సం(క్రాంతి సంబరాలు




కొడంగల్, జనవరి 15 (మేజర్ న్యూస్): సం(క్రాంతి పండగను కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ (గ్రామాల్లో (ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇంటి ముందు రంగు, రంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. చిన్నారులు, యువకులు గాలిపటాలను ఎగరవేశారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్‌పర్సన్ వాణి(శీయాదవ్ ఇంటి ముందు మహిళలు ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. అనంతరం కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేశారు. ఈ కార్య(క్రమంలో మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## డబ్బ కోటి ఆంజనేయుల తల్లి డి. లక్ష్మి మృతి పట్ల సిపిఐ నివాళులు...



మేడ్చల్ జిల్లా (ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి,15):తెలంగాణ రా(ష్ట రైతు సంఘం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు డబ్బ కోటి ఆంజనేయుల తల్లి డి. లక్ష్మి (69) శ్రీరంగవరం (గ్రామం, మేడ్చల్ మండలంలో బుధవారం మరణించారు.ఈ సందర్భంగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి.జి. సాయిల్ గౌడ్ వారి పార్థివ దేహాన్ని సందర్శించి, ఎ(ర్రజెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ, విప్లవ జోహార్లతో ఆయన (ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# చిగురింత నరసింహారెడ్డి తల్లి దశదిన కర్మలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 15): మహేశ్వరం కార్పొరేషన్ బాలాపూర్ గ్రామస్తులైన బి ఎం సీ నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ నగరపాలక మాజీ చిగురింత నరసింహారెడ్డి మాతృమూర్తి సరోజినమ్మ దశదినకర్మలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కొలన్ శంకర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ మిర్పేట్ నూతన అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి బిక్షపతి చారి కార్పొరేటర్లు కిడారి గోవర్ధన్ రెడ్డి మల్లేష్ ముదిరాజ్ టి శ్రీధర్ రెడ్డి బంగారు ప్రభాకర్ శ్రీనివాసరెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నాయకులు గడ్డం వెంకటేష్ తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసి వారి కుటుంబాన్ని కూడా పార్లమెంటు సభ్యులు పరామర్శించారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 15) ః సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతియేటా చేవెళ్ల గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లమ్మ దేవాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు చేసి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, సత్యనారాయన, పొట్ట దయాకర్ తదితరులు ఉన్నారు.

# క్రీడాకారులు, యువతకు ఎల్లవేళలా ప్రోత్సాహం – కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్గౌడ్

మాడ్గుల, మేజర్న్యూస్(జనవరి 15): ప్రతిభకలిగిన క్రీడాకారులతో, గ్రామాభివృద్ధికి పాటుపడే యువజన సంఘాలకు ప్రోత్సాహమందించడంలో ముందుంటానని మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్గౌడ్ అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలలో తమ గ్రామ యువత ప్రతిభచాటి ప్రధమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకోవడ ం అభినంధణీయమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు క్రికెట్ టోర్నమెంట్లో ప్రథమ విజేతగా నిలిచిన కట్టా ఛ్తిరంజన్ జట్టుతో పాటు ద్వితీయస్థానంలో నిలిచిన కట్ట అనిల్ జట్టుకు ఒక్కో జట్టుకు 2559 రూపాయల చొప్పున రెండు జట్లకు 5వేల 118 రూపాయల నగదు బహుమతిని ఆయన అందజేసి క్రీడాజట్లను అభినందించారు. ఈ సందర్భంగా నవీన్గౌడ్ మాట్లాడుతూ ప్రతిభకలిగిన క్రీడాకారులకు ప్రభుత్వాలతో పాటు ప్రజలంతా అభినందించి ప్రోత్సాహిస్తే మారుమూల గ్రామీణ క్రీడాకారులు సైతం జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు, ఆయా జట్ల క్రీడాకారులు కాస శేఖర్, కట్ట మహేష్, పి. శివ,



మల్లేష్, కిరణ్, నాగరాజు, కట్ట జంగయ్య, వెంకటేష్, శేఖర్, నీల కృష్ణయ్య, రవి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

–సీఐ భూపాల్ శ్రీధర్ –మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 15) ః క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయని చేవెళ్ల సీఐ భూపాల్శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ తండ్రి శ్రీశైలం జ్ఞాపకార్థంగా మండల పరిధిలోని ఊరెళ్ల గ్రామంలో కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈవాలీబాల్ టోర్నమెంట్కు ముఖ్యఅతిథిగా చేవెళ్ల సీఐ భూపాల్శ్రీధర్ హాజరై క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడాపోటీల వల్ల యువత ఆరోగ్యంతో పాటు స్నేహభావం పెరుగుతుందన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయన్నారు. గెలుపోటములు సహజంగా తీసుకోవాలని సూచించారు. గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ను సీఐ అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్లు జహంగీర్, మలిపెద్ది వెంకటేశంగుప్తా, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, డాక్టర్ వైభవ్రెడ్డి, మాజీ సర్పంచ్ విఠలయ్య, మాజీ వార్డు సభ్యులు వీరేశం, యాదయ్య, పరమేశ్వర్, గ్రామస్థులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుడి తోడ్పాటు



మాడ్గుల, మేజర్న్యూస్ (జనవరి 15): మాడ్గుల మండలం దిల్వార్ఖాన్పల్లి గ్రామానికి చెందిన బావాజీ వెంకటయ్య, బావాజీ భీమయ్యలు ఈనెల 11న కడ్తాల్ మండలం మైసిగండి ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈమేరకు మృతుల కుటుంబాలను ఇర్విన్ బిఆర్ఎస్ నాయకులు కడారి అల్లాజీయాదవ్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి 100 కిలోల బియ్యం, 4వేల రూపాయల చొప్పున తోడ్పాటునందించి భరోసానింపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పగుడాల దేవేందర్, శ్రీనివాస్, నల్లవెల్లి శ్రీను, బద్ది రాజు, బూడిద జంగయ్య, బాతుక కొండల్, సురిగి శివ , గోరేటి కిరణ్, ఎనమల్ల రవి, బావాజీ గోవర్ధన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న రాష్ట్ర కురుమ సంఘం నాయకుడు బండ సూరి





గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 15) : కురుమల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కురుమ సంఘం రాష్ట నాయకుడు బండరి సూరి పేర్కొన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సంధ్యానగర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ కురుమ సంఘం అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వెల్లడించారు. సంఘం ఆధ్వర్యంలో సంఘ సేవ, సామాజిక సేవా కార్యక్రమాలకు తోడ్పాటును అందించాలని అన్నారు. కార్పోరేషన్ సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కే.లక్ష్మణ్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున కురుమల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడుతామన్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో అందరినీ కలుపుకొని పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, కుల సోదరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేద్దాం

- పలు రాజకీయ, కుల సంఘాల నేతల పిలుపు
- ఫిబ్రవరి 7 న జరిగే సభకు మా మద్దతు ఉంటుంది
- సభలో మేము కూడా పాల్గొంటాము : పలు రాజకీయ నేతలు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 15) : ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఫిబ్రవరి 7 న హైదరాబాద్లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభలో మేము కూడా పాల్గొని సభను విజయవంతం చేస్తామని మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు నారి యాదయ్య, లచ్చిరామ్ నాయక్, మిద్దె శ్రీనివాస్ గౌడ్, కె రవి నాయక్తో పాటు ఎస్టీ, బీసీ కుల సంఘాల నేతలు, పలు రాజకీయ పార్టీల నేతలు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని లోయపల్లిలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరగాలని, మేమంతా అండగా ఉంటామని అన్నారు. ఫిబ్రవరి 7 న హైదరాబాద్లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభలో కూడా పాల్గొంటామని తెలిపారు. మందకృష్ణ మాదిగ కేవలం మాదిగ జాతి కోసమే కాకుండా సబ్బండ జాతుల కోసం పోరాడుతున్న వ్యక్తి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ల పెంపు కొరకు పోరాడిన వ్యక్తి అని గుర్తుచేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజేపీ నాయకులు హజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నియోజకవర్గ గౌరవఅద్యక్షుడు బోసుపల్లి ప్రతాప్, అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్, ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్, నియోజకవర్గ నాయకులు బండిమీది కృష్ణ, బోడ కృష్ణ, ఎంఎ స్టాలిన్, బండి రాజు గౌడ్, కారింగ్ రాజు, ఊరుపక్క యాదయ్య, చిట్టి మారయ్య, మహేందర్, నవీన్, జానయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పతంగులు ఎగరవేస్తూ బిల్డింగ్ పైనుండి కింద పడి మృతి

బిజెపి సీనియర్ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి పార్టీ జెండాను కప్పి పార్థివదేహానికి నివాళులర్పించారు





బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 15): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెల గూడ 142 బూత్ అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కే. మహేష్ యాదవ్ పతంగులు ఎగరవేస్తూ ప్రమాదవశాత్తు జారీ బిల్డింగ్ పై నుండి పడి మృతి చెందారు. మహేష్ యాదవ్ మృతి విషయం తెలుసుకొని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి విచ్చేసి మృతదేహానికి పూలమాలవేసి భారతీయ జనతా పార్టీ జెండా కప్పి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహేష్ మరణం బాధాకరమని ఒక చురుకైన కార్యకర్త భారతీయ జనతా పార్టీ కోయిపోయిందని అన్నారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సోమేశ్వర్, రమేష్ ముదిరాజ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# 2030 నాటికి పసుపు ఎగుమతులను ఒక బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యం : ఐసీఆర్ఐఈఆర్

**- ఆమ్వే నివేదిక విడుదల  - పసుపు ఉత్పత్తి స్థిరీకరణకు, రైతుల సాధికారతకు చర్యలు అవసరం**




హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలో కీలకమైన పసుపు కేంద్రాలలో ఒకటైన నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ లాంఛనంగా ప్రారంభించారు. కొత్త బోర్డు 2030 నాటికి పసుపు ఎగుమతులను ఒక బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ (ఐసీఆర్ఐఈఆర్), ఆమ్వే ఇండియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ పసుపు రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరిస్తూ.. ప్రపంచ పసుపు మార్కెట్‌లో భారతదేశ స్థానాన్ని పెంపొందించడానికి వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను అందించారు. 'మేకింగ్ ఇండియా ది గ్లోబల్ హబ్ ఫర్ టర్మరిక్' పేరుతో సంయుక్త నివేదికను విడుదల చేశారు. ఈ నివేదికలో ముఖ్యాంశాలు.. పసుపు గ్లోబల్ మార్కెట్‌లో 2020లో యూఎస్డీ 58.2 మిలియన్ల విలువ కలిగిన ఈ మార్కెట్ 2028 నాటికి 16.1 శాతం సీఏజీఆర్ పెరగనుంది. భారతదేశంలో పసుపు ఉత్పత్తి 2023-24లో 297,460 హెక్టార్లలో పసుపు సాగు చేసి 1,041,730 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉంది. పసుపు ఉత్పత్తిని స్థిరంగా ఉంచడం, రైతులకు శక్తివంతమైన సాధనాలు అందించడం కోసం నిర్ణీత చర్యలు అవసరమని నివేదిక స్పష్టం చేసింది.

రైతుల సమస్యలపై దృష్టి పెట్టి, పరిష్కార మార్గాలను ఈ నివేదిక సూచించింది. మూడో పక్ష ఆర్గానిక్ సర్టిఫికేషన్ రైతులకు మెరుగైన ధరలు అందించే అవకాశం కలిగించినప్పటికీ, ఇది ఖరీదైనది. సబ్సిడీ అందుబాటులో లేదు. అందువల్ల, నివేదిక మూడో పక్ష ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై సబ్సిడీ ఇవ్వాలని, నియంత్రణ సంస్థలను సరళతరం చేయాలని, ఎగుమతులను ప్రోత్సహించేందుకు పరస్పర గుర్తింపు ఒప్పందాలను సంతకం చేయాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా అధిక కర్కుమిన్ (5 శాతానికి పైగా) కలిగిన పసుపు డిమాండ్‌లో భారతదేశం కేవలం 10 శాతం మాత్రమే సరఫరా చేస్తుంది. అధిక కర్కుమిన్ కలిగిన వర్గాలను అభివృద్ధి చేయడానికి ఆర్%డ%డీ అవసరమని నివేదిక సూచించింది. ఈ వర్గాలను గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లలో మార్కెట్ చేయడం ద్వారా భారత ఎగుమతులను పెంపొందించవచ్చు.

భారతదేశానికి 6 జీఐ ఉత్పత్తులు ఉన్నప్పటికీ, ఇంకా అధిక కర్కుమిన్ (5 శాతం పైగా) ఉత్పత్తులకు జీఐ పొందే అవకాశముందని నివేదిక పేర్కొంది. ఈ సందర్భంగా ఐసీఆర్ఐఈఆర్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ దీపక్ మిశ్రా మాట్లాడుతూ 2020 నాటికి భారత పసుపు ఎగుమతులు ఒక బిలియన్ డాలర్లకు చేరతాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంచనా వేసిందన్నారు. ఈ లక్ష్యానికి మద్దతుగా ప్రభుత్వం జాతీయ పసుపు మండలిను ఏర్పాటు చేసిందన్నారు. భారతదేశం గ్లోబల్ పసుపు ఉత్పత్తి, ఎగుమతుల్లో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి మా నివేదిక లక్ష్యాలకు అనుగుణంగా సిఫారసులు చేసిందని తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ అర్పిత ముఖర్జీ మాట్లాడుతూ ఈ నివేదిక లక్ష్యం.. పసుపు, పసుపు ఉత్పత్తుల అభివృద్ధి, పెరుగుదలపై దృష్టి సారిస్తుందన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ పసుపు ఉత్పత్తి, ఎగుమతి కేంద్రంగా చేయడంలో సహాయపడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆమ్వే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజనీష్ చోప్రా మాట్లాడుతూ ఈ నివేదిక రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, కంపెనీలు, పాలసీ మేకర్స్ అభిప్రాయాలను ఆవిష్కరించిందన్నారు. పసుపు పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలను విశ్లేషించిందని తెలిపారు. ఆహార భద్రతను పోషక భద్రతతో అనుసంధానం చేయడం, పసుపును న్యూట్రాస్యూటికల్‌గా వినియోగంలో వైవిధ్యాన్ని పెంచడం ద్వారా భారత ఎగుమతులను పెంచడంలో ఈ నివేదిక ప్రభుత్వ లక్ష్యానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. నివేదిక విడుదల అనంతరం 'పసుపు విలువ జోడించిన ఉత్పత్తులలో భారతదేశ ఆధిక్యతను భద్రపరచడం' అనే అంశంపై ఆసక్తికరమైన ప్యానల్ చర్చ జరిగింది. ఈ చర్చకు రామకృష్ణన్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రైమస్ పార్టనర్స్‌లో సస్టైనబిలిటీ, వ్యవసాయ ప్రాక్టీస్ హెడ్, మోడరేటర్‌గా వ్యవహరించారు. డాక్టర్ ప్రభాత్ కుమార్, హార్టికల్చర్ కమిషనర్ (ఎన్బీఎం%డ% సీఈవో సీడీబీ, ఈడీ (ఎన్బీబీ)), వ్యవసాయ, రైతు సంక్షేమ విభాగం, డాక్టర్ జయంత్ దాస్‌గుప్తా, భారతదేశ డబ్ల్యూటీఓ మాజీ రాయబారి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ చర్చలో పలు రంగాల నిపుణులు పాల్గొన్నారు.. దేవజిత్ ఖౌండ్, ప్రిన్సిపల్ ఎకనామిక్ అడ్వైజర్, వ్యవసాయ, రైతు సంక్షేమ విభాగం. డాక్టర్ సీమా పురి, పూర్వ ప్రొఫెసర్, హోం ఎకనామిక్స్ ఇనిస్టిట్యూట్, ఢిల్లీ విశ్వవిద్యాలయం. డాక్టర్ సౌవిక్ దత్తా, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇంద్రప్రస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఢిల్లీ. విరాట్ బహ్రీ, జాయింట్ డైరెక్టర్, సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ ట్రేడ్ రిసెర్చ్, ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (టీపీసీఐ). భారత ప్రభుత్వంలోని నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్ ముఖ్యోపన్యాసాలతో కార్యక్రమం ప్రారంభమైంది.

## గానుగాపూర్‌లోని శ్రీదత్తాత్రేయుడి ఆలయాన్ని దర్శించుకున్న నాల్గవ తరగతి సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పౌర్ణమిని పురస్కరించుకుని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా గానుగపూర్‌లోని చారిత్రాత్మకమైన శ్రీదత్తాత్రేయుడి ఆలయాన్ని సందర్శించి, అక్కడి ఆలయంలో ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్థానిక సాధువునుంచి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ఘనంగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉప్పగూడ ఆశోక్‌నగర్‌లోని వర్కల సత్యనారాయణ నివాసంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దాసయ్య,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హసన్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరి ధన్‌రాజ్‌లు పాల్గొని,వర్కల సత్యనారాయణకు శాలువాకప్పి,ఆయనచేత ప్రత్యేకంగా కేక్‌ను కట్ చేయించి, కేక్‌ను తినిపించి, జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికి వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## సత్యం కరుణతో ప్రయోగించి నప్పుడు కత్తి కంటే కలం గొప్పది

ఆల్వాల్, మేజర్ న్యూస్ :మాతమహాత్మా గాంధీస్వరాలకువాస్తవిక అంశాలకు అక్షర రూప మీవ్వం డి, .... సామాజిక న్యాయనికి దోహదం చేయండి,...మార్పును విశ్రుతం చేయండి. స్వచ్ఛందంగా మేలైన సమ సమాజ నిర్మాణానికి సహకరించండి. ( బీ థ వాయిస్ ఫర్ థ వాయిస్ లెస్,). ఈ గొప్ప లక్ష్య సాధనకు కలాలను,గళలను దోపిడీ వ్యవస్థపైన ఎక్కు పెడుతారని బుజు పట్టిన దూలిని కలాలతో దులిపి వేసి, తాడిత, పిడిత,నీరుపేదల,ఆదివాసుల, అణగారిన ప్రజల హక్కులను కాపాడు తారని వీరికి జరిగే అన్యాయాలను,అక్రమాలను,దౌర్జన్యాలను, అత్యచారాలను పసి కూనలపై అగత్యాలను,మానబంగాలను, దోపిడిలను మీ కలాలతోని గురి పెట్టి వీరిని కాపాడుతారని మీ కలాలకు న్యాయం చేస్తారని అణగారిన ప్రజల హ క్కుల పోరాట కమిటి గద్దర్ అభిమాను ల సంఘం,జజ్జనక కళా మండలి, తెలం గాణ అంబేద్కర్ యువజన సంఘాలు కోరుచున్నవి.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బైక్...వ్యక్తి మృతి



చందానగర్,మేజర్ న్యూస్ : విద్యుత్ స్తంబాన్ని ఢీకొట్టి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భార్య,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫ్రాంక్ లీన్ ఫెలిక్స్ %వా/శీ% ఆల్బర్ట్ ఎర్నెస్ట్ ఫెలిక్స్, వయస్సు: 27 సంవత్సరాలు,జిమ్ ట్రైనర్ గా పనిచేస్తూ బిహెచ్ఈఎల్ %ు.చీశీ.312/ూ%, లో నివాసం ఉంటున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్నేహితులు వంశీ, ప్రకాష్ ఇంటికి వెళ్లాడు. అక్కడ వారు వైన్ తాగారు. మద్యం తాగి ఉండడంతో అతని స్నేహితులు ఫెలిక్స్ ను డ్రాప్ చేస్తామని చెప్పారు. అతను వినకుండా తన వాహనంపై నెంబరు %ూ15ఖీఖీ%2906 పై బయలుదేరి కోకాపేట నుండి ఇంటికి తిరిగి బయలుదేరాడు. మార్గమధ్యంలో నల్లగండ్ల సమీపంలోని అపర్ణ వద్ద ఉన్న స్తంభానికి ఢీకొట్టడంతో తలకు బలంగా తగలడంతో స్థానికులు నల్లగండ్ల సిటిజన్ ఆస్పత్రికి తరలించారు. కాగా అతను చికిత్స పొందుతూ మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారు. దీంతో భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని చందానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మధ్వసమాఖ్య ఆధ్వర్యంలో
# వధూవర పరిచయ వేదిక

హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఆంధ్ర మధ్వసమాఖ్య ఈనెల 19వ తేదీ ఆదివారం రాజమండ్రిలో వధూవర పరిచయ వేదిక నిర్వహిస్తోంది. మల్లిగ సత్రంలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే ఈ వివాహ పరిచయ వేదికకు ప్రముఖ ఆడిటర్ అంగర లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహిస్తారు. కానుగోవి వాసుదేవాచార్యులు వధూవరుల బుక్ లెట్ ను ఆవిష్కరిస్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన మధ్వ వధూవరులు తమ తల్లిదండ్రులతో వచ్చి ఈ పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మధ్వ సమాఖ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

## నూతన సంవత్సరంలో ముదిరాజ్‌ల సమస్యలపై పోరాడుతా

**- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 15) :

నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. నూతన సంవత్సర ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ముదిరాజ్‌ల సంక్షేమానికి, అభివృద్ధికి చొరవ చూపుతానని వివరించారు. ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉందని వివరించారు. అందులో భాగంగానే ప్రత్యేకంగా ముదిరాజ్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ముదిరాజ్‌లకు అండగా నిలుస్తుందని వివరించారు. తాను స్వయంగా ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేస్తున్నానని వివరించారు. ఎప్పటికప్పుడు ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ఓ వారధిలా పని చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్వాల్‌లో మా తెలంగాణ టివి వీడియో జర్నలిస్ట్ మృతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో గత పది సంవత్సరాలుగా మా తెలంగాణ టి. వి. లో వీడియో జర్నలిస్టుగా పని చేస్తున్న తంగలపల్లి నాగరాజు గుండె పాటుతో మరణించారు. అతని వయస్సు 42 సంవత్సరాలు కాగా అతనికి భార్య రాజ్యం లక్ష్మి, కుమారుడు బద్రీనాథ్, కూతురు నవ్యశ్రీ ఉన్నారు. అందరు జర్నలిస్టు మిత్రులతో చనువుగా వుంటూ ఎలాంటి వివాదాలకు తావివ్వకుండ వృత్తికి ప్రాధాన్యాటానిచ్చిన వ్యక్తిగా మంచి వ్యక్తిగా పేరుతెచ్చుకున్నారని మా తెలంగాణ టి. వి. యాజమాన్యం వారు అన్నారు. టి. వి. యాజమాన్యం రాజేష్ మాట్లాడుతూ ఆయన అకాల మరణం మా మనసులను కలచివేసిందని ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు రాంపల్లిలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## దళిత గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలి

**మాల మహానాడు. జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ**

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : దళిత గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలనీ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గన్ పౌండ్రి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ...తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి దళిత జాతి పై, నిజంగా ప్రేమ ఉంటే వెంటనే దళిత గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలనీ, గ్రామాలను అభివృద్ధి చేసుకోవటానికి ప్రత్యేకంగా ప్రభుత్వ నిధులు కేటాయించాలని శ్రీకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప మంత్రిని కోరారు. ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు చేయకుండా ప్రభుత్వం తప్పు దారి మల్లించవద్దని విజ్ఞప్తి చేసారు. గతం లో పాలకులు చేసిన తప్పులను, ఈ ప్రభుత్వం చేయకూడదన్నారు. ఎస్సి కార్పొరేషన్ నిధుల కోసం కేంద్ర సామాజిక సంస్థ %చీూఖీణజ% తో ఒప్పందం కుదుర్చుకొని నిరుద్యోగ,దళిత యువత కు రుణాలు ఇవ్వాలని తెలంగాణా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మాల మహానాడు అంటరాని కులాల ఐక్యత, అభివృద్ధి, అధికారం కోసం పోరాటం చేస్తుందన్నారు. మాల ల పైన విషం చిమ్మడం మానుకొవాల న్నారు. ఎలాంటి వ్యాపారం లేకుండా ఎట్లా ఆస్తులు కుడ పెట్టాడో మొత్తం దళిత సమాజానికి చెప్పాల్సిన బాధ్యత మందకృష్ణ పైన ఉన్నదని డిమాండ్ చేసారు. వర్గీకరణ మంత్రం అనేది రేపు రాబోయే ఎన్నికల్లో బీజేపీద్వారా వర్గీకరణ తో ఎదిగిన మాదిగలు మాత్రమే లబ్ది పొందు తా రని, గ్రామీణ పేదలు ఇతర ఎస్సి కులాలు కావని. ప్రజలు ప్రభుత్వం గుర్తించాలని. ఎస్సి ల వర్గీకరణ అంశం లో బీసీ కులాల నాయకులు వేలు పెట్టవద్దని మనవి చేస్తున్నామని. బీసీ కులాల రిజర్వేషన్ ఎస్సి కులాల రిజర్వేషన్ వేర్వేరు. బీసీ లో ఏ బి సి డి విభజన జరిగిన తరువాత ఆయా కులాల మధ్య తరతమ్యాలు ఎందుకు పోలేదని ప్రశ్నించారు. సామజిక న్యాయం ఎందుకు జరగలేదని. అనవసరంగ ఎస్సి వర్గీకరణ విషయంలో బీసీలు జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు.

# లే మామిడి ఎల్‌పిఎల్ - 8 విజయవంతంగా ఆడిన క్రికెట్ ఆటగాళ్లు

- యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు లభిస్తుంది : కేశంపేట్ పోలీస్ సిఐ
- గౌరవ అతిథి కేశంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి
- మొదటి బహుమతి రెండో,వ బహుమతి అందజేసిన గోగు వెంకట్ నారాయణరెడ్డి గోగు శశివర్ధన్ రెడ్డి ,సుకుమార్
- నగదు బహుమతులు మాజీ సర్పంచ్ మాదాగౌని శ్రీశైలం గౌడ్ సహకారం చేశారు






కేశంపేట్ మేజర్ న్యూస్ (జనవరి 15): యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని కేశంపేట్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో లేమామిడి ఎల్, పి, ఎల్, 8 క్రికెట్ మ్యాచ్ ఫైనల్ మొదలయింది ఈ క్రికెట్ ఆటలో ఆర్ సి బి బెంగళూరు మొదటి బహుమతి దక్కించుకున్నారు. సీ ఎస్ కె సూపర్ కింగ్ రెండవ బహుమతి దక్కించుకున్నారు. ఈ మ్యాచ్ సాయ సహకారాలు అందించిన గోగు వెంకట్ నారాయణరెడ్డి , మరియు గోగుశ వర్ధన్ రెడ్డి, సుకుమార్, బహుమతులకు సహయ సహకారాలు అందించంచారు . మరియు ఆ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ నగదు బహుమతులు 12000 రూపాయలు ఆటగాళ్లకు అందజేశారు. వారు మాట్లాడుతూ..క్రీడ పోటీలు యువకులలో ఐక్యతను పెంచుతాయి, క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు. వ్యాయామం, చురుకుదనం తో జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు.

లికేశంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి మాట్లాడుతూ... యువతకు క్రీడలు విద్య క్రమశిక్షణ ఎంతో అవసరమని అన్నారు. యువకులు ఫోన్ చూస్తూ కొన్ని గేమ్ లు ఆడుతూ. సమయం వృధా చేస్తున్నారని తెలిపారు. ఫోన్ ద్వారా యువత సైబర్ నేరగాళ్లు తో మోసపోతున్నారని అలాంటి మోసాలకు దూరంగా ఉండాలని వీలైనంతవరకు ఫోన్ లో విద్యకు సంబంధించిన, ఉపాధికి సంబంధించిన మంచి విషయాలు వినియోగించుకోవాలి అని యువతకు సూచించారు. యువకులు మద్యానికి, చేడు అలవాట్లు కు దూరం ఉండాలన్నారు.గ్రామ మాజీ సర్పంచ్ గోగు శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..లే మామిడి గ్రామంలో %బ్రాూ% 8 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ బహుమతి %=జదీ% బెంగళూరు మొదటి బహుమతి ..
%జూఖ% సూపర్ కింగ్ రెండవ బహుమతి దక్కించుకున్నాయని అన్నారు. యువత గ్రామాల్లో క్రమశిక్షణగా క్రీడల్లో పాల్గొంటున్నారని వారిని అభినందించారు. వారికి సహకరించిన యువకులకు గ్రామ పెద్దలకు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ , గోగు శిశు వర్ధన్ రెడ్డి , జాంగిర్ స్వామి యువకులు, నాయకులు క్రీడాకారులు ,పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ఏ ఒక్కరికి ప్రభుత్వ పథకం మిస్ కావొద్దు....

★జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి 15):అర్హత కలిగిన ఏ ఒక్కరిని కూడా మిస్ చేయకుండా,ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ఆయన ఎంపీ డి ఓ లు, ఏం ఆర్ ఓ లకు టేలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి సర్కులర్ మెమో ప్రకారం ప్రణాళిక సిద్ధం చేయాలని, దానికి సంబంధించి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఆదేశిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....జిల్లాలో రైతు భరోసా, ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ఏం పి డి ఓ, ఏం ఆర్ ఓ లు మున్సిపల్ కమిషనర్ లతో సమన్వయం చేసుకొని నేటి లోగా లిస్ట్ అవుట్ చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి పూర్తి చేసిన లిస్ట్ ను సూపర్ చెక్కింగ్ పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు, వార్డ్ సభలకు బృందాలను ఏర్పాటు చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలన్నారు.రుణ మాఫీ, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల గురించి గ్రామాల వారీగా, వార్డ్ వారీగా లిస్ట్ రెడీ చేయాలన్నారు. ఏం ఆర్ ఓ లు కమిటీ లు ఏర్పాటు చేసి పూర్తి చేసిన లిస్ట్ ను సూపర్ చెకింగ్ చేసి పూర్తి చేయాలనీ మండల అధికారులకు ఆదేశించారు.

# కనికరం లేని కసాయి కొడుకు ..

★ తండ్రి మృతి, తల్లికి గాయాలు ★ నేరస్థున్ని పట్టుకొని కటకటాల పాలు చేసిన శామీర్ పేట పోలీసులు




శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 15):కుటుంబ కలహాలు తల్లిదండ్రులపై దాడికి కారణము అయ్యాయి.ఈ దాడితో తండ్రి మృతి చెందగా, తల్లి కి తీవ్ర గాయాలు కాగా, దాడికి పాల్పడిన కొడుకు కటకటాల పాలయ్యాడు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోపరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.,.. తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామిర్ పేట పెద్దమ్మ కాలనీలో నివాసం ఉండే అలకుంట నరసింహ ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నారు. ఈ మధ్యకాలంలో కుటుంబ కలహాల కారణంగా భార్యతో గొడవపడి తండ్రి హనుమంతు(50), తల్లితో కలిసి కాలనీలోనే ఓ ఇంటిని కిరాయికి తీసుకొని నివాసం ఉంటున్నారు. నరసింహ మద్యానికి అలవాటు పడ్డాడు.ఈ క్రమంలోనే మంగళవారం మధ్యాహ్నం దాదాపు మూడు గంటల ప్రాంతంలో తల్లి, చెల్లి( యాదమ్మ అలియాస్ రాధమ్మ )ల చీర పై వివాదం జరిగింది. ఈ వివాదములో తల్లి అనుకోకుండా చేపల అక్వేరియం ను తాకడంతో కిందపడి పగిలిపోయింది. దీంతో కోపోద్రిక్తుడైన అతను తల్లి పొట్ట, కాళ్లపై బలంగా దాడి చేశారు. ఆమె క్రింద పడిపోవడంతో తండ్రి హనుమంతు ఈ సంఘటనను ఆపేందుకు ముందుకు వచ్చాడు. వెంటనే తండ్రి పై దాడి చేయడంతో హనుమంతు తల, నుదుటి పై రోకలి కర్రతో కొట్టి, ఇటిక తో తలకు గుద్దాడు. దాడిలో గాయపడిన హనుమంతు ను 108 కాల్ చేయగా సంఘటన స్థలానికి వచ్చిన వైద్య సిబ్బంది అప్పటికే హనుమంతు మృతి చెందినట్లు ధృవీకరించారు. యాదమ్మ పోలీసులకు సమాచారం అందించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# మాడ్గులలో నేడు దివంగత సూధిని జయంతి వేడుకలు

– మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 15): కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి కార్యక్రమాన్ని గురువారం మాడ్గుల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మాడ్గుల – మాల్ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఎస్‌జెఆర్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, సూధిని అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సూధిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకల వివరాలు తెలిపారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 15) : చేవెళ్ల మండలంలో సంక్రాంతి సంబ రాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు సాంస్కృతిక సాంప్ర దాయాలకు ప్రతిరూపంగా ఇంట ముందు రంగులతో ముగ్గులు వేశారు. యువకులు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి కేరింతలు, నృత్యాలు చేస్తూ గాలిపటాలు ఎగరవేసి ఆనంద పడ్డారు.





# కన్హాశాంతి వనం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం

– రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 15):లక్ష మంది ఏక కాలంలో ధ్యానం చేసేలా ఏర్పాటుచేసిన ప్రకృతి ఒడి కన్హా శాంతి వనమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. ధ్యానంతో మానసిక ప్రశాంతత, బుద్ధికుశలత పెరుగడంతో పాటు అనేక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంను బుధవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వేయి ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కన్హా శాంతివనాన్ని కలియతిరిగి ప్రకృతి అందాలను ఆస్వాదించి మాట్లాడుతూ ఈ శాంతి వనంలో ఏక కాలంలో ఒక లక్ష మంది ధ్యానం చేసుకునే మందిరాలు నిర్మించడం, విద్యా, వైద్యం వంటి సౌకర్యాలు ఉండటం పట్ల నిర్వాహకులను అభినందించారు. దైనందిన జీవితంలో మనిషి వివిధ అంశాలపై ఒత్తిడికి గురవుతున్నారని, ఇలాంటి సమయంలో కన్హా శాంతి వనంలో సాంత్వన లభిస్తుందని పేర్కొన్నారు. ధ్యానం, యోగాలు భారత దేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరాలని చిన్నారెడ్డి తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు, దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజలు కన్హా శాంతి వనంలో సాంత్వన పొందుతున్నట్లు ఈ సందర్భంగా రామచంద్ర మిషన్ సంస్థ చైర్మన్ కమలేష్ జీ పటేల్ చిన్నారెడ్డికి వివరించారు.